గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 09-11-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-11-09 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-11-10 | 2021-11-11 | 2021-11-12 | 2021-11-13 | 2021-11-14 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 10.0 | 60.0 | 50.0 | 6.0 | 11.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 27.7 | 27.0 | 27.2 | 27.1 | 27.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.3 | 21.2 | 21.0 | 21.0 | 20.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 87 | 86 | 86 | 83 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 52 | 54 | 53 | 53 | 52 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10.0 | 10.0 | 12.0 | 10.0 | 10.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 360 | 350 | 350 | 340 | 340 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 5 | 8 | 8 | 5 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 27-28 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 20-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

తుఫాను ప్రభావంతో మోస్తరు నుంచి భారి వర్షసూచన ఉన్నందున పొలాల్లో నిలిచే అధిక నీటిని త్వరగా వెలుపలికి పంపేలా చూడాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

రాగల రెండు రోజులలో ఒక మోస్తరు నుంచి అక్కడక్కడ భారి వర్షాలు కురిసే అవకాశం ఉన్నది. కనుక రైతులు అప్రమత్తంగా ఉండాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • వర్ష సూచన ఉన్నందున నారుమడులు పోసుకొన్న రైతులు మురుగు నీరు బయటకు పోవుటకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. • పక్వ దశలో వుండి వరి కోతలు చేపట్టవలసిన రైతులు అవకాశాన్ని బట్టి వర్షానంతరం కోతలు చేపట్టడం లేక కోత చేపట్టి కుప్పలు వేసిన పంటను ఒక దగ్గర వేసి ప్లాస్టిక్ శీట్లతో కప్పి భద్రపరచుకోవాలి. • ప్రస్తుతం అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున వర్షాలు తగ్గిన తరువాత వరిలో సుడి దోమ ఆశించే అవకాశం వుంది. నివారణగా నీటిని తీసివేసి పొలాన్ని అప్పుడప్పుడు ఆరబెట్టి బుప్రోఫిజిన్ 1.6 మి.లీ./ లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుతం వర్ష సూచన ఉన్నందున ఉన్న మినుము మరియు పెసర వేసిన రైతులు, పొలంలో నీరు నిలిచినట్లైతే నిలువ ఉన్న నీటిని బయటకు పంపివేసి, ఒక లీటరు నీటికి శిలీంద్ర నాశనులైన మాంకోజెబ్ 2.5 గ్రా/లీ. నీటికి కలిపి వర్షం లేని రోజున పిచికారీ చేయాలి. |
| వేరుశనగ | అక్కడక్కడా అధిక వర్ష సూచన ఉన్నందున పక్వ దశకు వచ్చి ఇంకా కోత చేపట్టని రైతులు తప్పనిసరిగా మొలక రాక ముందే కోత చేపట్టి ఆరబెట్టి నిల్వ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం టమోటా పంటలో ఆకు మాడు తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ప్రోపికోనజోల్ 1 మి.లీ. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) మాంకోజెబ్ 2 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| సాధారణ సలహా | రాగల రెండు రోజులలో ఒక మోస్తరు నుంచి అక్కడక్కడ భారి వర్షాలు కురిసే అవకాశం ఉన్నది. కనుక రైతులు రాగల రెండు నుంచి మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి. 1. నారు మడులలో, ఇప్పుడే నాట్లు వేసిన మరియు ప్రధాన పొలాలలో అధిక వర్షం కురిసి నీరు నిల్వ వుండే పక్షంలో వెంటనే ఆ నీటిని పొలం నుండి వెలుపలికి పంపాలి. 2. ఆలస్యంగా కోత కోసి కళ్లాలలో వున్న వేరుశనగ, మొక్కజొన్న, పసుపు మరియు అపరాల వంటి పంటలను భద్రపరచుకోవాలి. 3. పక్వ దశకు వచ్చిన కూరగాయలను అరటి గెలలను కోసి భద్రపరచుకోవాలి. 4. పశువులు, గొర్రెలు, మేకలు మొదలగు జీవాలను బయటకు వదలకుండా షెడ్ల లోపలే కట్టి ఉంచుకోవాలి. 5. అధిక వర్షాలకు పొలాలలో నిలిచిన నీటిని వీలయినంత త్వరగా వెలుపలకి పంపాలి. 6. ఒకటి, రెండు రోజులు పురుగు / తెగుళ్ల మందుల పిచికారీ, ఎరువులు వేయడం వంటివి ఆపాలి. |